## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 204 | ఆదివారం | 26-04- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 204 | Sunday | 26-04- 2026 | Price: ₹3/- | Pages: 8 |




## 10న రాష్ట్రానికి ప్రధాని మోదీ

**పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**సికింద్రాబాద్‌లో పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ**

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 10వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం

మిగతా 2లో




# కవిత కొత్త పార్టీ.. టీఆర్ఎస్

## తెలంగాణ రాష్ట్ర సేన పార్టీగా ఆవిర్భావం

**కేసీఆర్ ఇప్పుడు మారిన మనిషి.. మర మనిషి**

**గుంట నక్కలు, తోడేళ్ళ మధ్యలో బందీ**

**రాజకీయ పరిణతి కోల్పోయిన కేసీఆర్**

**కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి**

**ప్రశ్నించినందుకు నన్ను బయటకు పంపిండు**

**ఇన్‌ఫ్రంట్ దేరీజ్ క్రొకడైల్ ఫెస్టివల్**

**రాష్ట్రంలో కర్కోటకుడి పాలన**

**గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా పట్టింపేదీ**

**సీఎం రేవంత్ పాలనపై కవిత విమర్శలు**

**కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డిలపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**పాంచజన్యం పేరుతో ఐదు హామీలు ప్రకటన**



**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. మేడ్చల్`మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేన'గా ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో మర్చిపోలేని రోజుగా అభివర్ణించారు. 'నేను అమ్మవారి భక్తురాలిని. నాకు సింగరేణి చాలా ఇష్టం. మీకంటే ఆడబిడ్డలంటే మరింత ఇష్టం. రాష్ట్రంలో అంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20 ఏళ్లుగా తెలంగాణ జాగ[illegible]తి ఎంతో కీలకంగా పనిచేసింది. బతుకమ్మ పాట వచ్చాక మన సంస్క[illegible]తికి ఊపిరి వచ్చింది. ఏమేమి కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో ఆ కలలో నిజం కాలేదు. కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదు. బానిస సంకెళ్లు తెగుతాయనుకుంటే రైతులకు బేడీలు ఉద్యమకారులకు కేసులు వచ్చాయి. ఆనాడు పాలించిన కుటుంబంలో నేను ఒకదాన్ని. నాడు జరిగిన తప్పులకు క్షమించమని కోరుతున్నా. తెలంగాణ ప్రజల కలల సాకారం కోసం తెలంగాణ రాష్ట్ర సేన

మిగతా 2లో

## శ్రీహరికోటకు విక్రమ్-1

**దేశంలోనే తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1**

**హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా తయారీ**

**జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్**

**మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ప్రత్యేక కార్యక్రమానికి సీఎం హాజరు**



**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి పైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్`1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్`క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్`1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ ఫైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని

మిగతా 2లో



## మే 5నుంచి బెంగాల్‌లో మహిళలకు స్వేచ్ఛ

**రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు**

**ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

3



## నేటి నుంచి స్వీయ జనగణన

**వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్-ఎన్యుమరేషన్ అవకాశం**

**కులగణనతో పాటు జనగణన ఈసారి ప్రత్యేకం**

**జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హొళికేరి**

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
జనగణన`2027లో భాగంగా తెలంగాణలో ఈ నెల 26 నుంచి సెల్ఫ్`ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హొళికెరి తెలిపారు. సెల్ఫ్`ఎన్యుమరేషన్ పక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని

మిగతా 2లో



## మెట్రో రైల్ బోర్డు చైర్మన్‌గా సీఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైవేట్ భాగస్వామ్య సంస్థ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్న వాటాలన్నీ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీలోగా సుమారు రూ.15 వేల కోట్ల

మిగతా 2లో

## టీఆర్ఎస్ ఆవిర్భావంతో బీఆర్ఎస్‌కు షాక్

**తమ బ్రాండ్ పోవడంతో నేతల్లో ఆందోళన**

3




## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

**తెలంగాణలో వచ్చిదే బీజేపీ**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

4






## చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్'

**ఎకనమిక్ టైమ్స్ అవార్డు అందజేత**

3




## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరం

**టీటీడీ మాజీ మెంబర్ శివకుమార్‌కు నోటీసులు**

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణలో సంచలనం సష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో సాక్ష్యాధారాల సేకరణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బ[illegible]ందం తాజాగా మరో కీలక వ్యక్తికి నోటీసులు జారీ చేసింది. యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టీటీడీ మాజీ సభ్యులైన కె. శివకుమార్ ఈ కేసు దర్యాప్తులో

మిగతా 2లో



## కేజ్రీవాల్ విధానాలు నచ్చకే పార్టీని వీడాం

**ఎంపీ రాఘవ్ చద్దా మరోమారు వెల్లడి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్25:**
భాజపాలో చేరిన ఎంపీ రాఘవ్ చడాÊఢ ఆమ్ ఆద్మీపార్టీని వీడటంపై మరోసారి స్పందించారు. తనతోపాటు మరో ఆరుగురు ఎంపీలు భయంతో

మిగతా 2లో

## అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

**ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**

**27 న రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు**

**ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు**

4



తరువాయి పేజీ..



# కవిత కొత్త పార్టీ.. టీఆర్ ఎస్

ఆవిర్భావించింది. రేపటి నుంచి చూస్తారు మా పని ఎలా ఉంటుందో మా పోరాటం ఎలా ఉంటుందో.' అని కవిత అన్నారు. బీఆరఎస్ పార్టీ గురించి కవిత సంచలన వ్యాఖ్యల చేశారు. ఆ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్నారు. అమ్మతనంతో పాలన సాగిస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని.. అనేకమంది తెలంగాణ రాష్ట్ర వచ్చిందన్నారు. నీళ్ల కోసం ఒక లక్ష ఇరవై ఒక్క వేల కోట్లు ఖర్చు పెట్టిందని.. 14 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చిందన్నారు. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరన్నారు. ఇప్పుడు కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి అన్నారు. 'ఆ సారు రారు.. గుంట నక్కలు, తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయి మాట్లాడుతున్నారు. కేటీఆర్‌కు ఏమి తెలియదు కాబట్టి మాట్లాడరు అనుకుందాం. కానీ కేసీఆర్ ఎందుకు మాట్లాడట్లేదు. ఆనాడు టీఆరఎస్ కోసం, కేసీఆర్ కోసం కొట్లాడిన వాళ్లకు ఏమి దక్కింది? ఇది మన కేసీఆర్ కాదు.. నేను కాళేశ్వరంలో అవినీతి జరిగిందని చెప్పాను. నన్ను బయటకు పంపి.. పందికొక్కులను పక్కన పెట్టుకున్నారు. ఇప్పుడు మనమే ప్రతిపక్షం అవుతాం. రెండేళ్ల తర్వాత మనమే అధికార పక్షం అవుతాం' అని కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని.. ఒక రాజకీయ నేతను అలా అనకూడదు.. కానీ, అనాల్సి వస్తుందన్నారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా.. సీఎం మాట్లాడట్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. అందుకే కర్కోటకుడని అంటున్నాం.. ఇప్పుడు మనమే ప్రధాన ప్రతిపక్షం, రెండేళ్ల తర్వాత మనదే అధికారమన్నారు. పాంచజన్యం పేరుతో ఐదు హామీలు ప్రకటించారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేస్తూనే ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఫ్రీగా విద్య అందిస్తాం.. ఏ రోగమైనా రానీ, ఏ ఆస్పత్రైనా సరే ఉచితంగా అందిస్తాం.. వ్యవసాయం: రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తాం.. ఉపాధి: రూ.2 లక్షల-రూ.20 కోట్ల వరకు యువతకు రుణాలు..ప్రభుత్వం ద్వారానే అందిస్తాం. మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్‌లో 4 లక్షల ఉద్యోగాలు నియమిస్తాం. ఉద్యమకారుల కు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు ఇస్తాం.. . సామాజిక న్యాయం సాధించాల్సిందే' అని ప్రకటించారు. అనంతరం బీఆరఎస్, కేసీఆర్ గురించి కవిత మాట్లాడారు. 'మన కేసీఆర్ అయ్యింటే పాలమూరు ప్రాజెక్టును కట్టించేవారు. మారిన కేసీఆర్ పంజాబ్ వెళ్లారు. జాతీయ పార్టీ పెడతానని చెప్పారు. సింగరేణిలో గనిలో కార్మికుడు చనిపోతే చూసొచ్చే వ్యక్తి. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. కేటీఆర్ మాట్లాడారంటే అనుకోవచ్చు. ఆయనకు రాజకీయం తెలియదు. ఒక కర్కోటకుడి పాలన నడుస్తోంది. ఇళ్లను కూల్చుతుంటే ఆదుకోవాల్సిన అమ్మలాంటి కేసీఆర్ ఎక్కడున్నారు..? మారుతారేమోనని చూశా.. కానీ, నన్నే సస్పెండ్ చేశారు. ఉద్యమకారులను పార్టీ నుంచి బయటకు పంపిన రోజే తాను మాట్లాడాల్సింది. కానీ, మాట్లాడలేదు.. ఇవాళ నాకు అదే జరిగింది. ఉద్యమంలో కొట్టినవారినే తీసుకొచ్చి పట్టం కట్టారు. వాళ్ల అనుచరులు మనవాళ్లను అణగతొక్కారు. ఉద్యమకారులను నామినేటెడ్ పోస్టులు ఇచ్చినా సరిపోయేది. కండువా వేసుకొని అప్పుడు పిచ్చోళ్లలాగా తిరిగాం. ఆ పార్టీలో అమ్మతనం పోయింది, మమకారం పోయింది. అందుకే కేసీఆర్ మన కేసీఆర్ కాదు. మరబొమ్మ అయ్యారు అని కవిత వ్యాఖ్యానించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బీఆరఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆరఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆరఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆరఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆరఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆరఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాల్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆరఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు.

# శ్రీహరికోటకు విక్రమ్-1

స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి






కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారత దేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3డి ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్-ఫైబర్ బాడీ రాకెట్. కార్బన్ ఫైబర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

## మెట్రో రైల్ బోర్డు చైర్మన్‌గా సీఎస్ రామకృష్ణారావు

డీల్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానుంది. ఈ మార్పుల నేపథ్యంలో మెట్రో రైల్ బోర్డులో కీలక నియామకాలు కూడా జరిగాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావును బోర్డు చైర్మన్‌గా నియమించింది. మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాగనున్నారు. అలాగే బోర్డు డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్, ఫైనాన్స్ సెక్రటరీ సుల్తానియా, అలాగే శివధర్ రెడ్డిని తెలంగాణ సర్కార్ నియమించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ, విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి.

## కేజ్రీవాల్ విధానాలు నచ్చకే పార్టీని వీడాం

పార్టీని వీడలేదని, కేజ్రీవాల్ విధానాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం ఆ పార్టీ సరైన మార్గంలో వెళ్లడం లేదని ఆరోపించారు. అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలు, నేతలు పార్టీని వీడారు. మరికొందరు విడిచిపెట్టే ప్రక్రియలో ఉన్నారు. అందులో ఉండటానికి ఎవరూ ఇష్టపడటం లేదు. భయం వల్ల పార్టీని వీడలేదు. నిరాశ, నిస్పృహ, అసహ్యం వల్లే బయటకు వచ్చాం. శీష్ మహల్ కారణంగా ఆమఆద్మీ ప్రతిష్ఠ దెబ్బతింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ప్రధాన కారణం అదే. ఎన్నికలు జరిగి ఏడాది లోపే శీష్ మహల్ పార్ట్ 2 వచ్చేసింది' అని రాఘవ్ చద్దా విమర్శించారు. అవినీతిపరులు, రాజీపడిన వారి చేతుల్లోకి ఆ పార్టీ వెళ్లిపోయిందని ఇటీవల బయటకు వచ్చిన ఎంపీలందరూ భావిస్తున్నట్లు చెప్పారు. దేశం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ పార్టీ పనిచేస్తోందని రాఘవ్ అంతకుముందు ఆరోపించారు. తాను వారి నేరాల్లో భాగం కావాలని అనుకోవడం లేదని, సరైన పార్టీలో ఉన్న భావన తనలో లేదన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరం

భాగంగా సిట్ విచారణను ఎదుర్కోనున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక సమాచారం సేకరించేందుకు శివకుమార్‌కు అధికారులు నోటీసులు పంపారు. మే 28వ తేదీన విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ విచారణ జరగనుందని సిట్ అధికారులు తెలిపారు. కేసీఆర్ హయాంలో రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీల ఫోన్లను ట్యాపింగ్ చేశారనే ఆరోపణలపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ కాగా, తాజాగా సాక్షుల విచారణలో భాగంగా శివకుమార్‌ను పిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్యాపింగ్ బాధితుల్లో శివకుమార్ పేరు ఉందా..? లేదా..? దీనికి సంబంధించిన ఇతర వివరాలు ఏమైనా ఆయనకు తెలుసా..? అనే కోణంలో అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వేదికగా చేసుకుని జరుగుతున్న ఈ విచారణ, ఈ కేసును మరింత సమగ్ర సమాచారాన్ని ఛేదించే దిశగా ఈ విచారణ సాగనున్నట్లు తెలుస్తోంది. మే 28వ తేదీన శివకుమార్ ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో ఎవరి పాత్రను బయటపెడుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## 10న రాష్ట్రానికి ప్రధాని మోదీ

ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగు పరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

## నేటి నుంచి స్వీయ జనగణన

వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని జీహెచఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జనగణన ఇది అని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న తొలి జనగణన కూడా ఇదేనని తెలిపారు. జనాభా లెక్కల సేకరణ వివరాలను ఆమె మీడియాకు వివరించారు. స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి కులగణన జరుగుతుండటం కూడా ఈసారి జనగణనలో ప్రత్యేకమని వివరించారు. ముఖ్యంగా మొదటిసారిగా జనగణన పక్రియలో ఈసారి సెల్ఫ్-ఎన్యుమరేషన్ పక్రియ పాటిస్తున్నామని.. ప్రజలు నేరుగా జనగణనలో పాల్గొనేందుకు ఇది ఒక మంచి అవకాశమని ఆమె చెప్పారు. వెబ్ పోర్టల్ ద్వారా స్వచ్ఛందంగా జనగణనకు తమ వివరాలను అందించవచ్చని తెలిపారు. సెల్ఫ్-ఎన్యుమరేషన్ అనేది తప్పనిసరి కాదని.. కేవలం ప్రజలకు ఒక సౌలభ్యం మాత్రమేనన్నారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటినీ లెక్కిస్తామని భారతీ హోళికెరి అన్నారు. ఆస్పత్రి, బడి, గుడి, గుడిసె, అద్దెభవనం ఇలా ఏదైనా జనగణన జరుగుతుందన్నారు. ' భవనంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. 2027 ఫిబ్రవరిలో రెండో దశ మొదలయ్యేలోగా అంతా సిద్ధం చేస్తాం. రెండో దశలో 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారం సేకరిస్తాం. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తాం. మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కు చేస్తారు. ప్రతి భవనంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయనేది మార్కు చేస్తారని ఆమె పేర్కొన్నారు.

## 47మంది మావోయిస్టుల లొంగుబాటు

### ఇంకా అజ్ఞాతంలోనే గణపతి తదితరులు

### తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐSజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు.





## సీఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.

## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

## ఎంతయినా ఒరిజినల్.. ఒరిజినలే

### కవిత పార్టీపై బీఆర్ఎస్ సెటైర్లు

**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
కవిత పార్టీపై బీఆరఎస్ వ్యంగ్యంగా స్పందించింది. కవిత తన కొత్త పార్టీ పేరును టీఆరఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన)గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై స్పందించిన బీఆరఎస్.. ఎంతైనా ఒరిజినల్ ఒరిజినలే అని సెటైర్ వేసింది. కవిత పార్టీ పేరును కాపీ కొట్టిందని అర్థం వచ్చేలా ట్వీట్ చేసింది. సెటైర్‌గా ఒరిజినల్, డూప్లికేట్ కోల్గేట్, బిస్లేరీ ఫొటోలు షేర్ చేసింది బీఆరఎస్. ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే అంటూ బీఆరఎస్ పోస్ట్ చేసింది. అయితే టిఆరఎస్ అన్న ఒరిజినల్ పార్టీ కూడా ఇప్పుడు తమ వద్ద లేదన్న ఇంగితం కూడా బిఆరఎస్ గుర్తించలేదు. ఒరిజినల్ ఉంటే డూప్లికేట్ గుర్తించవచ్చారు. ఒరిజినల్ లేకుండానే బిఆరఎస్ విమర్శలు చేస్తోందని కొత్తగా ఏర్పాటైన టిఆరఎస్ నేతలు అప్పుడే విమర్శలకు పదను పెట్టారు. అంతేగాదు ఆయన ఫామ్‌హౌజ్నుంచి రారు అని కూడా కెసిఆర్‌పై సెటైలర్లు గుప్పించారు.

## ఆప్ సరైన రీతిలో నడవకనే ఈ దుస్థితి

### ఎంపీలు పార్టీ వీడడంపై అన్నాహజారే స్పందన

**రాలెగావ్, ఏప్రిల్25:**
ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరు మంది రాజ్యసభ ఎంపీలు ఆ పార్టీని వీడిన విషయం తెలిసిందే. ఆప్‌కు గుడ్‌బై చెప్పిన ఆ ఎంపీలు బీజేపీలో చేరారు. అయితే ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త హన్నా హజారా మాట్లాడారు. ఒకవేళ ఆమ్ ఆద్మీ పార్టీ సరైన మార్గంలో పయనిస్తే, బహుశా రాఘవ్ చద్దాతో పాటు ఇతర ఎంపీలు కూడా పార్టీని వీడేవారు కాదు అని అన్నాహజారే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ హక్కు ఉంటుందని, బహుశా ఆ ఎంపీలు ఏదైనా సమస్యను ఎదుర్కొని ఉంటారని, అందుకే వాళ్లు పార్టీ వీడినట్లు తెలుస్తోందన్నారు. మహారాష్ట్రలోని అహల్యనగర్ జిల్లాలో రిపోర్టర్లతో అన్నాహజారే మాట్లారు. అన్నాహజారేతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యనేత కేజీవ్రాల్ అవినీతి ఉద్యమం సాగించిన విషయం తెలిసిందే. ఆప్ రాజ్యసభ ఎంపీలు రాఘవ్ చద్దా, సందీప్ పథాక్.. ఢిల్లీలో శుక్రవారం వీడియో సమావేశం నిర్వహించి.. ఆ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. ఆప్ రాజ్యసభ సభ్యుల్లో మూడో వంతు పార్టీని వీడుతున్నట్లు చద్దా తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీలో నాయకత్వ లోపం తలెత్తిందని, ఒకవేళ ఆ పార్టీ కనుక సరైన మార్గంలో పయనిస్తే, బహుశా వాళ్లు పార్టీని వదిలి వెళ్లేవారు కాదని అన్నాహజారే అన్నారు.

## మమత, మోదీ.. ఇద్దరూ ఇద్దరే

### ఆమె బెంగాల్‌ను.. ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు

### ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్

**కోల్‌కతా, ఏప్రిల్25:**



ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆరఎసఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింపజేస్తారన్నారు. ఆరఎసఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

## హైకోర్టు సీజేగా జస్టిస్ లీసా గిల్

### లోక్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

### అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. ఆమెతో ప్రమాణం చేయించారు. జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండీగఢ్. అక్కడ కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య, ప్రభుత్వ మహిళా కాలేజీలో హ్యూమానిటీస్‌లో డిగ్రీ చదివారు. పంజాబ్ యూనివర్సిటీలో ఎలఎల్‌బీ, ఎలఎలఎం పూర్తిచేశారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని పంజాబ్-హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, రెవెన్యూ, రాజ్యాంగపరమైన కేసుల ద్వారా అన్ని రంగాల్లో అనుభవం గడించారు. సుదీర్ఘకాలం చండీగఢ్‌కు, పలు ప్రభుత్వరంగ బోర్డులకు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు. 2014 మార్చి 31న పంజాబ్-హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఇదిలావుంటే లీసాగిల్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. తొలి మహిళా చీఫ్ జడ్జిగా ఎపికి రావడం గర్వకారణమని అన్నారు.

# సంస్కరణలకు అనుగుణంగానే విజన్-2020

**సంస్కరణలకు ముందు.. తరవాత దేశాన్ని అధ్యయనం చేశా**
**టెక్నాలజీని అందుపుచ్చుకోవడంతోనే ఫలితాలు**
**పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం**
**ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్**
**టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ అవార్డు అందుకోవడం ఆనందం**
**దీంతో ఏపీకి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం**
**ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ అవార్డు కార్యక్రమంలో చంద్రబాబు**



**ముంబై, ఏప్రిల్25:**
ఆర్థిక సంస్కరణలకు ముందు.. తర్వాత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020 అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవేనని అన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. ప్రముఖ వీడియో సంస్థ ఎకనమిక్ టైమ్స్ అందించే ప్రతిష్ఠాత్మక ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర' అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం. ఈ పథకం ఓ గేమ్ ఛేంజర్. లక్షమంది మార్గదర్శులు.. 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత చాలా ముఖ్యం. అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతుందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని.. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందని వెల్లడించారు. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని వివరించారు. ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే ఈ జనాభా నిర్వహణ పక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చని. కానీ భవిష్యత్తులో జనాభాను సాధించలేమని చెప్పుకొచ్చారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9 శాతం ఉందని.. ఏపీలో అది 1.5 శాతం మాత్రమే ఉందని.. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారుతాయని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి అమలు చేయాలని నిర్ణయించా మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# టీఆర్ఎస్ ఆవిర్భావంతో బీఆర్ఎస్‌కు షాక్

**తమ బ్రాండ్ పోవడంతో నేతల్లో ఆందోళన**




**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ఆవిష్కరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేనగా అంటే టిఆరఎస్‌గా ప్రకటించారు. పార్టీ పేరు బిఆరఎస్‌కు షాక్‌కు గురి చేసింది. శనివారం ఉదయం కవిత సర్వ మత ప్రార్థనలు చేశారు. బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి ర్యాలీగా బయల్దేరారు. గన్‌పార్కులో అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం నేరుగా సభా ప్రాంగణానికి చేరుకుని ఉదయం 10 గంటలకు పార్టీ పేరు ప్రకటించారు. అనంతరం.. పార్టీ జెండా విష్కరించారు. ఈ పార్టీ పేరు బీఆరఎస్‌ను బిగ్ షాక్‌కు గురి చేసింది. ఇదిలా ఉండగా.. పార్టీ ప్రకటించే సభా ప్రాంగణాన్ని తెలంగాణ కలలు ఉట్టిపడేలా డిజైన్ చేయడం ఆకట్టుకుంది. వరంగల్ కాకతీయ కళా తోరణం ఆకృతిలో ఏర్పాటు చేసిన ప్రధాన ద్వారం, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు ఫులే, ఆచార్య జయశంకర్ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. ద్వారానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు. బిఆరఎస్‌ను మళ్లీ టిఆరఎస్‌గా మార్చే ఆలోచన ఉందని ఇటీవలే ఓ సందర్భంలో కెటిఆర్ అన్నారు. ఇప్పుడు టిఆరఎస్ ఆవిర్భావంతో వారికి షాక్ తగిలినట్లు అయ్యింది. అంతేగాకుండా తండ్రిని, అన్నను ఆమె టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఫాంహౌస్ వీడి కేసీఆర్ బయటకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నా. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?. అధికారం వచ్చాక ఆయన మమకారం కోల్పోయారు. మారిన మరబొమ్మ కేసీఆర్. మాటల మనిషి, మర మనిషి, మారిన మనిషి కేసీఆర్. ఎక్కడ కష్టం వచ్చినా ఆ సారు రారు. గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి. అదే మన కేసీఆర్ అయితే పాలమూరు దగ్గర కుర్చీ వేసుకుని మరీ పనులు పూర్తి చేసేవారు. కేసీఆర్ మారతారేమో అని చూశా. ఇళ్లు, భూములు అమ్ముకుని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ఏం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మీద కర్రలతో దాడులు చేసిన వారికి పదవులు ఇచ్చారు. ఉద్యమకారులకి మర్యాద ఇచ్చారా?. కేసీఆర్ మారిపోయారు కాబట్టే నేను యుద్ధం చేస్తున్నా. మనకు ప్రాణాలు అడ్డంపెట్టి పోరాడే సైన్యం కావాలి. నేను ఏం తప్పు చేశానని నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాళేశ్వరం మీద మాట్లాడితే సస్పెండ్ చేస్తారా?. అవినీతి చేసిన పందికొక్కులని కేసీఆర్ పక్కన పెట్టుకున్నారు అంటూ విమర్శలు గుప్పించారు.

## మే 5నుంచి బెంగాల్‌లో మహిళలకు స్వేచ్ఛ

### రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు

### ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**కోల్‌కతా, ఏప్రిల్25:**



ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లుపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో నూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

## చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్'

### ఎకనమిక్ టైమ్స్ అవార్డు అందజేత

**అమరావతి, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముంబై వేదికగా ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర' అవార్డును అందుకున్నారు. ప్రముఖ దినపత్రిక 'ఎకనమిక్ టైమ్స్' సీఎం దార్శనికతకు, పాలనా సంస్కరణలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాల కల్పన, సులభతర వాణిజ్యంలో చంద్రబాబు చూపుతున్న చొరవను కొనియాడుతూ ఎకనమిక్ టైమ్స్ ఈ అవార్డును అందించింది. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఏపీని కీలక భాగస్వామిగా మలిచినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, పేదల సంక్షేమంపై ముఖ్యమంత్రి చేసిన కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ప్రజా రాజధాని అని సీఎం అభివర్ణించారు. మరోసారి అమరావతిని నిర్మించే అవకాశం తనకు దక్కడం తన అదృష్టమని సీఎం వ్యాఖ్యానించారు. నవ్యాంధ్ర నిర్మాణంలో అమరావతి ఒక ప్రపంచ స్థాయి ఐకాన్‌గా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని, నిధుల పరంగా, మౌలిక సదుపాయాల పరంగా మద్దతు లభిస్తోందని వెల్లడించారు. పేదరికం నిర్మూలన కోసం పి-4 విధానాన్ని తీసుకువచ్చామని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి పేదల అభ్యున్నతికి కృషి చేయడమే ఈ పి-4 లక్ష్యమని వ్యాఖ్యానించారు. సంపదను సృష్టించి, ఆ సంపదను తిరిగి పేదల సంక్షేమానికి మళ్లించేలా ఈ విధానం ఉండబోతుందని సీఎం వివరించారు. ముంబై పర్యటనలో చంద్రబాబుకు లభించిన ఈ గౌరవం ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల ఆకర్షణకు మరింత బలాన్ని చేకూర్చనుందని అధికారులు తెలిపారు. అమరావతిపై సీఎం వ్యక్తం చేసిన విశ్వాసం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
EDITORIAL
ఎడిటోరియల్
QUICK TODAY
quicktodaynews.com
ఆదివారం 26 ఏప్రిల్ 2026


# సంపాదకీయం

## తండ్రిని ఎదురించి శంఖారావం పూరించిన కవిత!

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆరఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదచ్చికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆరఎస్‌ను బిఆరఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆరఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆరఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆరఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆరఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్టసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆరఎస్ పార్టీకి షక్ లాంటిదే. టిఆరఎస్ పార్టీని పునరుద్దరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆరఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగతి ద్వారా తెలంగాణ సాంస్కతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆరఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కు బిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆరఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేఛ్చను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్దత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# ఏపీలో పలు చోట్ల పెట్రోల్ బంకుల్లో నో స్టాక్

**బారులు తీరిన వాహనదారులు**

**పెట్రోల్, డీజిల్ కోసం అగచాట్లు**

**పెట్రో కొరతపై సీఎం అత్యవసర సమీక్ష**

**తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం**

**పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు**




**అమరావతి, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాల్లో అనేక పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక' బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో ఇంధనం కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని సమాచారం. పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా అయిపోవడంతో వాహనదారులు బంకుల వద్ద నిరాశగా వెనుదిరుగుతున్నారు. కొన్నిచోట్ల బంక్ సిబ్బందితో వాహనదారుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా ఆయిల్ కంపెనీలు అప్పు ప్రతిపాదికన ఇంధన సరఫరాను నిలిపివేయడమేనని తెలుస్తోంది. పెండింగ్ బకాయిలు చెల్లించిన తర్వాతే సరఫరా పునరుద్ధరిస్తామని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేసినట్లు సమాచారం. పాత బకాయిల చెల్లింపుల్లో జాప్యం కారణంగా ఈ సంక్షోభం ఏర్పడిందని తెలుస్తోంది. ఇక నష్టాలు, పరిశ్రమల్లో వినియోగం తగ్గుదల కూడా సరఫరాపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. కొండపల్లి పారిశ్రామిక వాడ సమీపంలో భారీ సంఖ్యలో ట్యాంకర్లు నిలిచిపోయాయి. ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద వందల సంఖ్యలో ట్యాంకర్లు స్టాండ్‌స్టిల్‌లో ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు కూడా సరఫరా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. దీంతో రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన సంక్షోభంపై నిన్న విజయవాడలో సివిల్ సప్లైస్ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ఏపీ పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్త సమావేశం నిర్వహించారు. చర్చలు సఫలమయ్యాయని, నిరంతర సరఫరా కొనసాగుతుందని ఆయిల్ కంపెనీలు తెలిపినట్లు డీలర్స్ అసోసియేషన్ పేర్కొంది. అయితే సమావేశం తర్వాత కూడా పలు బంకుల వద్ద 'నో స్టాక' బోర్డులు కనిపిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. సమస్యను వెంటనే పరిష్కరించి సాధారణ సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పలు పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ కోసం వినియోగదారులు, రైతులు, వాహనదారులు టిన్నులతో బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సీజన్‌లో ఈ కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో వరి పంట కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రైతులు వరి కోత యంత్రాల సహాయంతో పంట మాసూళ్లలో నిమగ్నమై ఉన్నారు. అయితే కోత యంత్రాలకు అవసరమైన డీజిల్ బంకుల్లో అందుబాటులో లేకపోవడంతో కోత పనులు అంతరాయం కలుగుతున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని నేపథ్యంలో రైతులు పండించిన పంటను ఎలాగైనా కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో డీజిల్ కొరత మరింత ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేసిన రైతులు వరి కోత కోసం యంత్రాలపై ఆధారపడుతున్నారు. ఇప్పుడు వాటికి ఇంధనం దొరకకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పెట్రో కొరతపై సీఎం అత్యవసర సమీక్ష**

రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో

# అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

**ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**

**27 న రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు**

**ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు**




**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):** బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్దమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

**తెలంగాణలో వచ్చిదే బీజేపీయేజపియే**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**



**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):** కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆరఎస్.. ఇప్పుడు బీఆరఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆరఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆరఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ద వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

## తండ్రి పిట్టల దొర.. బిడ్డ పిట్టల దొరసాని

**కవితకు రాజకీయ సమాధి కట్టిందే బీజేపీ**

**మీడియా సమావేశంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్**



**హైదరాబాద్, ఏప్రిల్25 (క్విక్ టుడే న్యూస్):** సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆరఎస్ పార్టీని కాదని బీజేపీని గెలిపించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా`పాకిస్తాన్ విభజన పక్రియలో ఎంతో మంది చనిపోయారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసుకున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావించారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆరఎస్ కళ్ళద్దాలతో చూడకండంటూ రాజకీయ పార్టీల నేతలకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యారన్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమ్మెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. పిట్టల దొర క్యారెక్టర్ కేసీఆర్ అయితే.. పిట్టల దొరసాని క్యారెక్టర్ కవితది అన్నారు. సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే ప్రజలు వాళ్లను ఓడించి బీజేపీని గెలిపించారన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 26 ఏప్రిల్ 2026

quicktodaynews.com



## పేద చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



**జనగామ, ఏప్రిల్ 25(క్విక్ టుడే న్యూస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో రోడ్డు ప్రక్కన కూరగాయలు, పండ్లు అమ్ముకునే పేద వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ ఏనుగు నర్సిరెడ్డి--ఊర్మిల దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాన, ఎండ తేడా లేకుండా కష్టపడే కూరగాయల విక్రేతలకు మన కృతజ్ఞతగా ఈ సహాయం అందిస్తున్నాం. సేవే పరమో ధర్మం అనే భావంతో అవసరంలో ఉన్నవారికి తోడుగా నిలవాలి అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్లు శ్రీరామ్ శ్రీనివాస్, పూర్వ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బాబు, బొంతపల్లి నాగరాజు, సురారం రాజు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంగీత విభావరి






**జనగామ, ఏప్రిల్ 25(క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా కేంద్రంలో శ్రీశారదా స్వరలహరి ఆధ్వర్యం లో నిర్వహించిన సంగీత విభా వరి ఆహుతులను అలరిం చింది. శనివారం స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ సంగీత విభావరికి ప్రముఖ గాయని, బ్యాంక్ ఆఫ్ బరోడా బెంగళూరు బ్రాంచ్ మేనేజర్ గొర్తి శ్యామల ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంగీత విభావరిలో పలువురు మెయిల్ సింగర్స్‌తో కలిసి శ్యామల ప్రసాద్ దాదాపు 60 పాటలు పాడారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగిన సంగీత విభావరితో పాఠశాల ప్రాంగణం హోరెత్తిపోయింది. కార్యక్రమంలో శారదా స్వరలహరి గౌరవ సలహాదారు మోతె సురేందర్ రెడ్డి, అధ్యక్షులు శ్రీబాష్యం విష్ణుచరణ్, కార్యదర్శి డి.అరవిందా చారి, కోశాధికారి జి.వి.ఎస్ గిరి, సభ్యులు గొర్తి దుర్గా ప్రసాద్, పోతు అనిల్ బాబు, ఉప్పలంచి నరేందర్, కొండ శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, సరిత, సందెల రమేశ్, వీరస్వామి పాల్గొన్నారు. కాగా, కార్యక్రమానికి ముందుగా ప్రముఖ ఫ్లూటిస్ట్ వేణుమాధవ్ తన వేణుగానంతో ఆహుతులను అలరించారు.

## అంజన్న సన్నిధిలో భక్తుల సందండి



**శివ్వంపేట, ఏప్రిల్ 25 (క్విక్ టు డే న్యూస్):**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

## ఆంజనేయులు నేతృత్వంలో
## టీఆర్ఎస్ సభకి భారీ తరలింపు




**జనగామ, ఏప్రిల్ 25(క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) నూతన పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి జనగామ జిల్లా నుంచి విశేష స్పందన లభించింది. తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అనంతుల ఆంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు, గ్రామాల నుంచి మొత్తం 42 బస్సుల్లో పెద్ద ఎత్తున ప్రజలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, ఉద్యమకారులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, మేధావులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీ ఆవిర్భావాన్ని ఘనంగా నిర్వహిస్తూ, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. గత పాలకుల తప్పులను, ప్రస్తుత పాలకుల లోపాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచుతూ, సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తెలంగాణ జాగృతి నాయకత్వంలో ఏర్పడిన ఈ టీఆర్ఎస్ పార్టీని ప్రజల హక్కుల కోసం బలమైన శక్తిగా తీర్చిదిద్దుతామని అనంతుల ఆంజనేయులు స్పష్టం చేశారు.ఈ సభలో అనంతుల ఆంజనేయులు, వీరన్న, గాండ్ల వెంకన్న, ఎడెల్లి సన్నీ, మూల ప్రభాకర్, పలాస సోమన్న, పొన్నం యాకన్న, విజయక్క, వెంకట్, లక్ష్మి, ప్రవళిక, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో
# ఘనంగా గ్రాడ్యుయేషన్ ఈసీసీ డే

**జనగామ, ఏప్రిల్ 25(క్విక్ టుడే న్యూస్):**
జనగామ పట్టణంలోని వడ్డెరవాడ లో అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ ఈసీసీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా 7 వ వార్డు కౌన్సిలర్ కమర్ సుల్తానా మరియు 8 వ వార్డు కౌన్సిలర్ సందుపట్ల మంజుల అంగన్వాడి సూపర్వైజర్ బి పూర్ణిమ హాజరైనారు ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దిట్టుగా అంగన్వాడి సెంటర్లు నడుస్తున్నాయని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి సెంటర్ లోనే చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలందరూ సంవత్సరంలో నేర్చుకున్న అంశాలన్నీ ప్రదర్శించారు విశిష్ట అతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ బి.పూర్ణిమ





మాట్లాడుతూ ఈ సంవత్సరంలో నేర్చుకున్న అంశాలన్నీ పిల్లలతో చెప్పించడం జరిగింది. మరియు అంగన్వాడీ కేంద్రం ప్రైవేట్ స్కూలుకు దీటుగా చెప్పడం జరుగుతుంది ఇందులో చిన్నారులకు అన్ని రకాల అభివృద్ధిలో భాషాభివృద్ధి శారీరక అభివృద్ధి మేధో వికాసము సృజనాత్మకత సాంఘిక అభివృద్ధి ఈ అభివృద్ధిలో అంగన్వాడి కేంద్రంలో పిల్లలు చక్కగా నేర్చుకుంటున్నారు పిల్లలను అంగన్వాడికి పంపించడం వల్ల ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత పౌష్టికాహారం పై అవగాహన కలుగుతుందని ప్రవేట్ పాఠశాలలకు దిట్టుగా మన సెంటర్లలో విద్యా అందుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియు అంగన్వాడీ టీచర్ ఎల్ రాములమ్మ మరియు చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు యుగాది కాలెండర్‌ల ఆవిష్కరణ

**జనగామ, ఏప్రిల్ 25(క్విక్ టుడే న్యూస్):**
త్రిమత ఏకైక గురువు , ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల వారి దివ్య ఆశీసులతో "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ" సభ్యులు కొన్నే ఉపేందర్, కొన్నే వెంకటేష్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణం ఆర్.టి.సి.ఎక్స్ రోడ్ లో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైతశకం-48) లను ఆలేరు ఎమ్మెల్యే ,. ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ జాతీయ కార్యవర్గ సమావేశం లో ఆవిష్కరించారు. అనంతరం పలువురికి త్రైతశకం48 క్యాలండర్ లను వితరణ చేయడం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని వారు అన్నారు..ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఇలాంటి క్యాలెండర్ మాకు దొరకడం మా అదృష్టం అని వారు అన్నారు.



## ఆర్టీసీ కార్మికుల పోరాటానికి అండగా
## ఉన్న ఎమ్మార్పీఎస్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ కార్మికులు

**జనగామ, ఏప్రిల్ 25(క్విక్ టుడే న్యూస్):**
ఆర్టీసీ కార్మికుల పోరాటం ఫలించిన నేపథ్యంలో ఆర్టీసీ కార్మికుల హక్కుల పోరాటానికి మద్దతు పలికి జనగామలో వారు చేపట్టిన కార్యాచరణలో క్రియాశీలకమైన పాత్ర పోషించి వారికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతగా ఆర్టీసీ కార్మికులు, ఆర్టీసీ జేఏసీ నాయకులు ఈరోజు జనగామలో ఎమ్మార్పీఎస్ నాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల పోరాటంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ నిర్వర్తించిన పాత్ర కీలకమైనదని, నాడు కెసిఆర్ ప్రభుత్వం మీద జరిగిన 55 రోజుల పోరాటంలో అలాగే నేడు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మాకోసం శ్రమించారని, మనోధైర్యాన్ని అందిస్తూ అండగా నిలిచారని కార్మికులు గుర్తుచేస్తూ వారి ఆకాంక్షలు నెరవేరిన శుభ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ వారి అభిమానాన్ని చాటుకున్నారుఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా



రాజశేఖర్ మాదిగ, బోట్ల మహేష్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, విహెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్, ఎంఎస్పి మండల అధ్యక్షులు దండు ఉమేష్ మాదిగలను సన్మానించి కృతజ్ఞతలు చెప్పారు.సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ. ఏండ్ల నాటి కల నెరవేరిందని, పోరాటం ద్వారానే ప్రభుత్వాన్ని కదిలించి న్యాయమైన డిమాండ్లను సాధించుకున్న ఆర్టీసీ కార్మికులకు ఎమ్మార్పీఎస్ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. చాలిచాలని జీతాలతో జీవనాన్ని కొనసాగిస్తూ శ్రమను నమ్ముకొని సంస్థ అభివృద్ధికి, రాష్ట్ర సాధన పోరాటానికి ముఖ్య భూమికను పోషించింది ఆర్టీసీ కార్మికులేనని, నాడు బిఆర్ఎస్ హయాంలో 50 రోజులపాటు సమ్మె చేసిన మోసానికి గురయ్యారని, గెజిట్ విడుదల చేసి, గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కూడా అపాయింట్మెంట్ డేట్ పట్టించకుండా అనుకూలమంటూనే అన్యాయానికి గురిచేసారని గుర్తుచేశారు .ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ, వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించడం హర్షం వ్యక్తం చేస్తూ నేడు రేవంత్ రెడ్డి సర్కార్ మంత్రివర్గ ఉప సంఘ కమిటీ నిర్ణయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి పలు డిమాండ్లకు అంగీకరించిన ప్రభుత్వం జూన్ 2 నియామక పత్రాలు ఇస్తానన్న నేపథ్యంలో ఆ ఇచ్చిన మాటకు కట్టుబడి మోసం జరగకుండా అపాయింట్మెంట్ తేదీనీ ప్రకటించి ప్రజా ప్రయోజన సంస్థగా ఉన్న ఆర్టీసీని రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, ఆర్టీసీని కాపాడాలని ముఖ్యమంత్రి నీ కోరారు.ప్రభుత్వ ఉద్యోగులుగా మారబోతున్న మీకు ఎల్లప్పుడూ ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఆర్టీసీ కార్మికులకు ఎమ్మార్పీఎస్ భరోసా ఇచ్చింది. కార్మికులు ఇలానే పోరాట స్ఫూర్తిని విడువకుండా హక్కులతో పాటు సమాజ అభ్యున్నతి కోసం ముందుకు నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సన్మానించినవారు ఆర్టీసీ జేఏసీ నాయకులు గురిమల్లె రాజు, శ్రీనివాస్, తాళ్లపల్లి రత్నం, విఎస్ఆర్ రెడ్డి, లక్ష్మీపతి, ఎదునూరి శ్రీనివాస్, ఎంబికే రెడ్డి, బాకీ రాజు తదితర కార్మికులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన..

## రాష్ట్ర ప్రభుత్వ విప్: అంబారిపేట

**వేములవాడ, ఏప్రిల్ 25**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజక వర్గం, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారి పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి శనివారం ఘనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావాలని ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య శాఖ అధికారులు ,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం 26 ఏప్రిల్ 2026

quicktodaynews.com



## మునుకుంట్ల ఐకేపీ దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**అఖిల భారత రైతు -కూలీ సంఘం ఏ.ఐ.కే.యం.ఎస్**



**మునుకుంట్ల, ఏప్రిల్ 25 (క్విక్ టుడే న్యూస్)**

మునుకుంట్ల ఐకేపీ సెంటర్లో రోజుల తరబడిగా ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడాన్ని నిరసిస్తూ ఐకేపీ సెంటర్ వద్ద ఏ.ఐ.కే.యం.ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.కే.యం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, పి.వై.యల్ జిల్లా నాయకులు గంగనబోయిన వీరాంజనేయులు లు మాట్లాడుతూ..ఈ నెల 8న మునుకుంట్ల గ్రామంలో ఐకేపీ సెంటర్ ను ప్రారంభించారని, అధికారులు, మిలర్ల నిర్లక్ష్యం తో వారానికి ఒక లారీ ధాన్యంను కూడా ఎత్తడం లేదని విమర్శించారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం మొత్తం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. కట్టంగూర్ మండల వ్యాప్తంగా ఐకేపీ సెంటర్స్ ల్లో ధన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎండలకు ఇబ్బందులు పడుతున్నారని, కనీసం సౌకర్యాలు కల్పించాలని డిమాడ్ చేశారు. మునుకుంట్ల ఐకేపీ సెంటర్ నిర్వాహకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సోమవారం తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా నాయకులు బూరుగు సత్తయ్య, నాయకులు, రైతులు నిమ్మనగోటి రాములు, చిలుముల సాయిలు, గంట రాములు, వల్లపు వెంకన్న, గద్దగూటి సత్తయ్య, పిచ్చమ్మ, సైదమ్మ, మల్లేశ్వరి, నాగమ్మ,సైదులు తదితరులు పాల్గొన్నారు.ద

## కనుల విందుగా శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి మాసకళ్యాణం



**నార్కట్పల్లి, ఏప్రిల్ 25(క్విక్ టుడే న్యూస్ ):**

:25-4-2026శనివారం నాడు మా0డ్ర కక్కిరేణి చిన్న తమ్మల గూడెం గ్రామాల శివార్లలో నెలవై యున్న శ్రీ పట్టాభి రామాలయం లో శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి బాగ్యమ్మ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి మణికంఠ చార్యులుపౌరోహితులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహాచార్యులు ఆధర్యంలో ఘనంగా నిర్వహించారు గణపతి పూజ పుణ్యాహ వాచనం స్వామి వారికి అమ్మవారికి పంచామృత అభిషేకం నూతన పట్టు వస్త్రాలు స్వామి వారి పాదాలు కడుగడం యజ్ఞోపవీత ధారణ జీలకర బెల్లం కళ్యాణ తంతు ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమంలో యాళ్ళ రాంరెడ్డి విజయలక్ష్మీ యాట వెంకన్న రాణెమ్మ దొంతూరి లింగయ్య యానాల లింగారెడ్డి పొంతం ప్రతాప్ రెడ్డి రామలింగయ్య పద్మ అచ్చమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మీకు మీరే ఎన్యూమరేటర్లు

**-తహశీల్దార్ నాగరాజు**



**బయ్యారం,,ఏప్రిల్ 25.**

జన గణన -2027 కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో మీ వివరాలను మీరే ఎన్యూమరేటర్ పోర్టల్లో పొందుపర్చుకునే అవకాశం ఉందని మండల తహసీల్దార్ నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 26 నుంచి మే 10వ తేదీ ఎన్యూమరేషన్ అందుబాటులో ఉంటుందన్నారు.ఇంటి సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడానికి సులభమైన, వేగవంతమైన విధానమన్నారు. మొబైల్ ఫోన్,కంప్యూటర్,ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా నమోదు చేసుకోవచ్చని తహసీల్దార్ తెలిపారు.వివరాలు నమోదు తరువాత యూనిక్ కోడ్ పొందాలని, అనంతరం ఇంటికి వచ్చే గణనాధికారికి చూపించాలన్నారు.మండలంలోని ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ ఉద్యోగులు,యువత,మహిళా సంఘాలు,స్వయం సహాయక సంఘాలు,బ్యాంకు ఉద్యోగులు,ఇతర రంగాల వారు స్వీయ లెక్కింపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎల్ ఓ సి మంజూరు చేసిన, రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్




**వేములవాడ, ఏప్రిల్ 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనగందుల తిరుపతి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైనందున వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి తెలుపగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వం నుండి 1,50,000 రూపాయల విలువగల వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "కేఎమ్ యువసేన" ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం

**వేములపల్లి,ఏప్రిల్ 25(క్విక్ టుడే )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరచినటువంటి శెట్టిపాలెం గ్రామానికి చెందినవిద్యార్థిని విద్యార్థులకు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గౌర శ్రీనివాస్,కేఎమ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బంటు మధు, బండారు మహిజ, పెదమాం శివమణి, బంటు సాయి, దుండిగాల చరణ్ తేజ, కోలా ఐశ్వర్య, కీర్తన, అమురాధ ఇందు, బంటు మానస, బంటు శివాని, కోల రేణుక,ఉన్నారు. సన్మాన కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ సాధించినటువంటి విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ కళాశాలలో చదివి గౌరవప్రదమైన మార్కులు సాధించడం గ్రామానికి ఎంతో గర్వకారణం అని మీరు





రాబోయే కాలంలో కూడా ఇలాగే చదివి ఒక వృద్ధులకు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శాలువాలు మరియు మెమోరండంతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ పెదపంగ సైదులు, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్ రావ్,వార్డ్ మెంబర్స్ కేఎం యువసేన నాయకులు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు,మరియు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## జనగణన ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలి-జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 25 (క్విక్ టుడే న్యూస్)**

జనగణన- 2027 ప్రక్రియలో భాగంగా ప్రజల సౌ కర్యార్థం ప్రవేశపెట్టిన స్వీయగణన 2 సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కోరారు. శనివారం జి ల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయ న మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ 26ఏప్రిల్ 2026 నుండి 10 మే 2026 వరకు నిర్వ హించడం జరుగుతుందని, జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తున్నదని మొదటి విడత మే11 నుం డి జూ న్ 9 వరకు హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ ఉంటుందని, ఫిబ్రవ రి 9, 2027 నుండి ఫిబ్రవరి 28, 2027 వరకు జనగ ణన ఉంటుందని తెలిపారు.జనగణన ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన స్వీయ గణనలో అంద రూ భాగస్వాములు కావాలని,ప్రజలు తమ వివరాల ను స్వయంగా అధికారిక వెబ్ పోర్టల్




ద్వారా నమోదు చేసుకో వాలని కోరారు. కుటుంబ సభ్యు ల్లో ఎవరైనా ఒకరు 15 నుండి 20 నిమిషాల్లో ఈ ప్రక్రియను పూర్తి చే యవచ్చని,నమోదు పూర్తయ్యాక మొబైల్ లేదా ఇ మెయిల్కు వస్తుందని, తర్వాత దశలో ఎన్యూ మరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ చూపిస్తే నమో దు ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు.నల్లగొండ జిల్లాలో 5 లక్షల 3 వేల గృహాలు ఉన్నాయని, 37 29 హౌ సింగ్ బ్లాక్ లను, 479 సర్కిల్లను ఏర్పాటు చేయడం జరిగిందని, 31 79 గణకులను 5031 మంది సూ పర్వైజ ర్లను, 41మంది చార్జి అధి కారులను నియమించినట్లు ఆ యన వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తు న్న ఈ జనగణన పూర్తిగా డిజిటల్ స్థాయిలో ని ర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విడత నిర్వహిం చే జనగణమనలో కులం వివరాలను కూడా నమోదు చేయ డం జరుగుతుందని, జనగణనకు సంబంధించి నాలుగు వి డతల శిక్షణ నిర్వహించాల్సి ఉండగా, ఇదివరకే రెండు విడ తలు పూర్తి చేశామన్నారు.ఏప్రిల్ 27 నుండి మూడో విడత శిక్షణ ఇవ్వనున్నామని వె ల్లడించారు. స్వీయగణనపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలందరూ భా గస్వాములు అయ్యేలా చూడాలని, దీని వల్ల రాష్ట్ర, జాతీయ స్థాయిలో రూపొందించే పథకాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, డిపిఆర్ఓ యు.వెంకటేశ్వర్లు హాజరయ్యారు.


## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

**జయశంకర్ జిల్లా ఏప్రిల్ 25**

గణపురం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన లబ్ధిదారులకు 47 మందికి 47,05,452/- రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని గణపురం, పరశురాంపల్లి,గొల్లపల్లి,చల్పూర్ లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్





లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం

### ఆర్టీసీ కార్మికులు వేములవాడ

**వేములవాడ, ఏప్రిల్ 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడంతో కార్మికులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికులు కోరిన 32 డిమాండ్లలో 29 డిమాండ్లను పరిష్కరిస్తున్నట్లు ప్రకటించడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో ఎదుట బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్న కార్మికులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు మరియు



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కార్మికులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించడం సంతోష దాయకమని తమకు అండగా నిలిచిన ఆది శ్రీనివాస్ కు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వమని వారు కొనియాడారు. విజయోత్సవం అనంతరం కార్మికులు తమ తోటి కార్మికుడు శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమ్మె కాలంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. కార్మికుల గోడును విన్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇకపై విధుల్లో మరింత బాధ్యతగా పనిచేస్తామని కార్మికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిపో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వీయ గణనకు శ్రీకారం

## 2027 జనగణనకు

## నడిగూడెం మండలంలో సన్నాహాలు పూర్తి





**నడిగూడెం, ఏప్రిల్ 25**

2027 జనాభా గణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి కీలక సూచనలు వెలువడ్డాయి. 23-04-2026న నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో సూర్యాపేట గౌరవ జిల్లా కలెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ 26-04-2026 నుండి 10-05-2026 వరకు చేపట్టబడుతుంది.జిల్లాలోని అన్ని శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు స్వీయ గణన ద్వారా తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన అనేది ప్రతి వ్యక్తి తనతో పాటు తన కుటుంబ సభ్యుల వివరాలను కూడా స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే ప్రక్రియ. ఈ నమోదు ప్రక్రియను ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా పూర్తి చేయాలి.ఈ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నడిగూడెం మండలంలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు 26-04-2026న వ్యక్తిగతంగా స్వీయ గణన పూర్తి చేసి, 2027 జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని తహసీల్దార్ సూరయ్య కోరారు.అలాగే, నడిగూడెంలో జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో తహసీల్దార్ సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ట్రైనర్లు రామదాసు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే..



**బయ్యారంఏప్రిల్ 25.**

ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రహదారులు,మౌలిక వసతులు,అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల విడుదల,నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎంకి వివరించారు.ముఖ్యంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమస్యలను శ్రద్ధగా విని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.ద

# మంత్రి సీతక్కను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే



**బయ్యారం, ,ఏప్రిల్ 25.**

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకన్నగూడెం వరకు బీటీ రోడ్డు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఈ రహదారి ఎంతో కీలకమని,ఈ రోడ్డు మంజూరు అయితే ఆ ప్రాంత అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
మంత్రి సీతక్క వినతిని సానుకూలంగా పరిశీలించి అతి త్వరలోనే రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు యువతకు మార్గదర్శకం..

## యువత వారి అడుగుజాడల్లో నడవాలి: చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి

## .ఫతేపురంలో అంబేద్కర్--పూలే--జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ.. ఘనంగా జరిగిన కార్యక్రమం



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 25**

మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత నడవాలని తెలంగాణ శాసన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలను ప్రతి యువకుడు ఆచరించాలని సూచించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య, హక్కుల కోసం వారు చేసిన పోరాటం నేటికీ మార్గదర్శకమని తెలిపారు.శుక్రవారం రాత్రి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను డా.పట్నం మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్‌తో కలిసి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన ద్వారా దేశానికి దిశానిర్దేశం చేశారని, పూలే సామాజిక సమానత్వం కోసం పోరాడారని, జగ్జీవన్ రామ్ పేదల హక్కుల కోసం నిలబడ్డారని పేర్కొన్నారు. వీరి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి అని, యువత విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి విగ్రహాల ఏర్పాటు వల్ల రాబోయే తరాలకు చైతన్యం పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మాన్నగారి వెంకటరెడ్డి, సీనియర్ నేత చిన్న శ్రీశైలం యాదవ్, శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ అఖిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, ఫతేపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ల్లో లేని మహిళలను గ్రూపుల్లో చేర్పించాలి

## రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సురేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్ : ఏఫ్రిల్ 25,**

సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల్లో లేని మహిళలను గ్రూపుల్లో చేర్పించాలని రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సురేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా పీ అండ్ టీ కాలనీలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్. హెచ్. జి) గ్రూపుల బ్యాంక్ లింకేజ్ చెక్కులను ఎస్. హెచ్. జి సభ్యులకు పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమీషనర్ సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గ్రూప్ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు.అలాగే అక్కడ ఆయన ఓటర్స్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై, తమ ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది.అదేవిధంగా ఎస్. హెచ్. జి గ్రూపుల ఏర్పాటు పై అవగాహన కల్పిస్తూ భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.రిసోర్స్ పర్సన్ లు ఇంటింటికీ వెళ్లి డోర్ టు డోర్ సర్వే నిర్వహించి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, గ్రూపుల్లో సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ స్వాతి, ఎంటమాలజీ టీమ్, శానిటేషన్ టీమ్ పాల్గొన్నారు.



# దాసరిగూడెంను అభివృద్ధి బాటలో తీసుకెళ్తా :సర్పంచ్ ఉప్పుల వెంకటరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 25**

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని,సి ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర అన్ని రంగాలలో దూసుకుపోతుందని, ప్రభుత్వం ఇటీవల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని తీసుకురావడం పట్ల గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం వేదిక అవుతుందని అన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా దాసరి గూడెంలో మొదటి విడతలో 11 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని, ఇల్లు లేని నిరుపేదలకు లబ్ధి చేకూర్చే విధంగా వారికి సొంత ఇంటి కలను నిజం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని, మరొక విడుదల స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహకారంతో మరికొన్ని ఇండ్లు తీసుకువస్తానని, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడంతో, గ్రామ ప్రజలకు అనునిత్యం సేవ చేయడమే లక్ష్యమన్నారు. దాదాపు 20 లక్షల రూపాయలతో గ్రామంలో నూతన సిసి రోడ్లు వేయడం జరిగిందని, త్రాగునీరు సరఫరా లో ఎటువంటి సమస్యలు లేకుండా జాగ్రత్త పడుతున్నమన్నారు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, అందజేయడం జరిగిందని, ప్రభుత్వ ఇటీవల ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా ఐదు లక్షల తో ప్రజలు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందని, దాసరిగుడం అభివృద్ధికి అన్ని రకాల ప్రణాళికలు ప్రజలతో కలిసి సిద్ధం చేయడం జరిగిందని గ్రామ అభివృద్ధిలో, వార్డు సభ్యులు ఉపసర్పంచ్ సహకారం ఉందని, రాబోయే రోజుల్లో నార్కెట్పల్లి మండలంలోనే దాసరిగూడెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ ఉప్పుల వెంకటరెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ ద్వారా తెలియజేశారు.



# హరిపిరాల గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఉపాధి కూలీల కృతజ్ఞతలు

**తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 25,**

హరిపిరాల గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీల సౌకర్యార్థం గ్రామపంచాయతీ యంత్రాంగం తీసుకున్న చర్యల పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన మంచినీటి సౌకర్యాన్ని (వాటర్) మరియు ఎండ తగలకుండా చలువ పందిళ్లు (నీడ) ఏర్పాటు చేయడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ... ఎండలు మండిపోతున్న తరుణంలో మా ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, కనీస సౌకర్యాలు కల్పించినందుకు గ్రామ సర్పంచ్ చెంచర్ల స్వాతి, ఉప సర్పంచ్ వెంకన్న మరియు పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్య అంశాలుమంచినీటి వసతి పని ప్రదేశంలో కూలీలకు సరిపడా తాగునీరు అందుబాటులో ఉంచారు.నీడ సౌకర్యం విశ్రాంతి సమయంలో ఎండ తగలకుండా నీడను సమకూర్చారు.పాలకవర్గ కృషి కూలీల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ సౌకర్యాలు కల్పిస్తున్న గ్రామ పంచాయతీకి ధన్యవాదాలు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి కూలీలకు అన్ని వసతులు కల్పించి, పనులను సజావుగా సాగేలా చేస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ ప్రెస్ నోట్ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.



RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

# QUICK TODAY

quicktodaynews.com


ఆదివారం 26 ఏప్రిల్ 2026





## గాయపడ్డ సింహంలో పులిహోర పాట

'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు తరుణ్ భాస్కర్. ఆయన.. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి నాయకానాయికలుగా నటించిన ఈ సినిమాని కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కించారు. పవన్ సాదినేని సమర్పణలో సప్తస్వ వి౦డియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. ఈ చిత్రం మే 1న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. 'ప్రేమకి పులిహోర కలిపామా.. ఇలాగ రాచేసి.. పెళ్లికి రూటే వేశామా.. మరోటి జతచేసి' అంటూ సరదాగా సాగిన ఈ పాటకు స్వీకర్ అగస్తీ స్వరాలతో పాటు సాహిత్యమందించారు. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఇందులో తరుణ్ ` మానసల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఓ ట్రెండీ కథతో రూపొందిన సినిమా. దీనికి సూర్య ప్రకాశ్ జోస్యుల కథ అందించగా.. విద్యా సాగర్ చింత ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు. శివకుమార్ కు డాక్టరేట్



## టాక్సిక్‌లో యాక్షన్ సన్నివేశాలు అదుర్స్

### దర్శకురాలు గీతూమోహన్ ప్రతిభ అద్భుతం అన్న యశ్

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక' ఈ సినిమా టీజర్ విడుదలైన నాటి నుంచి చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. 'టాక్సిక'లోని సన్నివేశాల గురించి యశ్ ఇటీవల సినిమాకాన్ వేడుకలో మాట్లాడారు. ఈ యాక్షన్ చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు తెరకెక్కిస్తు న్నందువల్ల సరికొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌పై ప్రశంసలు కురిపించారు. 'సాధారణంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు అంటే పురుష దర్శకులే బాగా చేస్తారనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ, ఈ గ్యాంగ్‌స్టర్ కథను ఒక మహిళా కోణంలో చూపించడం అనేది చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని శృంగార సన్నివేశాల నుంచి యాక్షన్ సీన్స్ వరకు ప్రతి దానిలోనూ ఆమె ఆలోచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సున్నితమైన భావాలను ఎంత హృద్యంగా చూపించారో.. యాక్షన్ సన్నివేశాలను కూడా అదే స్థాయిలో తెరకెక్కించారు. అన్నిరకాల భావోద్వేగాలను లేడీ డైరెక్టర్ ఇంత బాగా ప్రజెంట్ చేయగలరా అని ఆమెతో ప్రయాణించాకే నాకు అర్థమైంది. ఇందులోని సన్నివేశాలు గతంలో చూడనివిధంగా విభిన్నంగా ఉంటాయి. గీతూ గొప్ప రచయిత కూడా.. ఆమె నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని యశ్ అన్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యశ్ సరసన ఐదుగురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల జూన్ 4కు వాయిదా పడింది.

## మెక్సికోలో వారణాసి సందడి

### భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపు

### రాజమౌళి వీడియో వైరల్

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న 'వారణాసి' మ౦వీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్ట్‌గా నిలిచింది.





## సతీ లీలావతిగా వస్తున్న లావణ్య త్రిపాఠి

టాలీవుడ్ ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి మళ్లీ సినిమాలతో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. చాలాకాలం తర్వాత ఆమె నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మెగా హీరో వరుణ్ తేజ్‌తో వివాహం, అనంతరం ఓ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత విడుదల అవుతున్న ఈ సినిమా కావడంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ చిత్రంపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో, దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మించిన ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'ఎసఎంఎస్ (శివ మనసులో శక్తి)' వంటి య౦త్‌ఫుల్ చిత్రాలతో గుర్తింపు పొందిన ఆయన, ఈసారి ఒక రొమాంటిక్ రిలేషన్‌షిప్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లావణ్య త్రిపాఠి సరసన దేవ్ మోహన్ హీరోగా నటించగా, వీరిద్దరూ భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ సినిమా కుటుంబ బంధాలు, దాంపత్య జీవితం, వాటిలో వచ్చే సంఘర్షణలను వినోదాత్మకంగా చూపించనుందని నిర్మాత నాగమోహన్ తెలిపారు. హాస్యం, భావోద్వేగాలు కలగలిసిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com